ప్రజాశక్తి

ఆదివారం 26 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విఎంసి బడ్జెట్‌పై సుదీర్ఘ చర్చ

పన్నుల భారాల దిశగా రూపకల్పన ?

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ వచ్చే ఆర్థిక సంవత్సరం (2023-24) బడ్జెట్‌పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తోపాటు ఆయా విభాగాల ఉన్నతాధికారులు చర్చించారు. మేయర్ చాంబర్లో శనివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సమావేశం జరిగింది. ఆయా విభాగాల అధికారుల నుంచి అందిన సమాచారం, జమా-ఖర్చులకు సంబంధించి పద్దుల వారీగా అకౌంట్స్ విభాగం తయారు చేసిన చిత్తుప్రతి వివరాల ఆధారంగా బడ్జెట్‌పై చర్చించినట్లు తెలిసింది. గ్రాంట్లు, స్పెషల్ గ్రాంట్లు, 14వ, 15వ ఆర్థిక సంఘాల కింద రావాల్సిన నిధులు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజి పనుల కింద విఎంసికి పెద్దమొత్తంలో నిధులు మంజూరు కావాల్సి ఉంది. గత అనుభవాలను పరిగణలోకి తీసుకొని వాస్తవ అంచనాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పనపై దృష్టి సారించాలని మేయర్, కమిషనర్ ఆయా విభాగాల ఉన్నతాధికారులకు సూచించినట్లు తెలిసింది. ప్రస్తుతం నడుస్తున్న ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ.1100 కోట్లు అత్యధికంగా ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసినవే ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్లు నిధులు ఆశించిన మేరకు రాకపోయినా ఆస్తి పన్ను దగ్గర నుంచి ఖాళీ స్థలాల పన్ను, నీటిచార్జీలు, డిఅండ్ఒ ట్రేడ్ లైసెన్స్, ఎస్టేట్ విభాగం నుంచి రావాల్సిన బకాయిలతోపాటు పెంచాల్సిన ఆస్తి పన్నులను పూర్తి స్థాయిలో పెంచేసి ప్రజలపై భారాలు మోపే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేయాలని సూచించినట్లు తెలిసింది. రూ.100 కోట్ల విలువైన అమృత్ పథకం కింద నీటిమీటర్లు బిగింపును పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, నిధుల లభ్యత అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఏదిఏమైనా భారాల దిశగా బడ్జెట్ రూపకల్పన చేసేందుకు అధికారులకు గ్రీన్ సిగ్నల్ అందినట్లు సమాచారం.

జడ్‌పి ఆదాయం పెంపునకు చర్యలు

ఖాళీ స్థలాల్లో నిర్మాణాలకు సమావేశంలో తీర్మానం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, చిత్రంలో కలెక్టర్లు పి.రంజిత్‌బాషా, ఎస్.డిల్లీరావు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా) : జడ్‌పి ఖాళీ స్థలాల్లో నిర్మాణాల ద్వారా ఆదాయ పెంచుకోవాలని కష్ణాజిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఇంకా పలు అంశాలను తీర్మానించారు. కష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జిల్లాపరిషత్ కన్వెన్షన్ హాల్లో జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన జరిగింది. విద్య, వైద్య ఆరోగ్యం, ఆర్‌డబ్ల్యూఎస్, గహనిర్మాణం, ఆర్అండి, పంచాయతీరాజ్ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. జడ్‌పి సొంత నిధులు పెంచడానికి, నూజివీడు, వత్సవాయి మండలం భీమవరం, జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేటల్లో పెట్రోల్ బంకులను ఆయా కార్పొరేషన్ల ద్వారా నిర్మించి లీజుకు కేటాయించడానికి సమావేశం తీర్మానించింది. మైలవరం, జగ్గయ్యపేట మండలాల్లో జడ్‌పి ఖాళీ స్థలాల్లో వాణిజ్య భవన సముదాయాలు నిర్మించాలని, నూజివీడు, కైకలూరుల్లో జడ్‌పి స్థలాల్లో నూతన ఫంక్షన్ హాళ్లు నిర్మాంచాలని తీర్మానించింది. అలాగే జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు జడ్‌పి స్థలంలో షాదీఖానా నిర్మాణానికి మైనార్టీ సంక్షేమ విభాగానికి లీజుకు ఇచ్చేందుకు సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మచిలీపట్నంలోని పట్టాభి ట్రైనింగ్ సంస్థ, విజయవాడలోని జన శిక్షణా సంస్థాన్‌లలో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు, ఉమ్మడి కష్ణాజిల్లాలోని గుడ్లవల్లేరు, మొవ్వ, వీరులపాడు, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, తిరువూరు మండలాల్లో కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని చెప్పారు. మిగిలిన మండలాల్లో కూడా శిక్షణ పొందిన వారికి కుట్టుమిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ హోమ్‌లు, శిశు గహాలు, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు, గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అవసరమైన నిధులను జిల్లా స్త్రీ శిశ అభివృద్ధి,

(మిగతా 6లో)

మామిడి వ్యాపారం ప్రారంభం

- నున్న మార్కెట్ నుండి ఢిల్లీకి ఎగుమతి
- టన్ను రూ.70 వేలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఆసియా లోకేల్లా మోడల్‌గా పేరొందిన నున్న (విజయవాడ) మామిడి మార్కెట్లో వ్యాపారం ప్రారంభమైంది. శనివారం నున్న మార్కెట్ నుంచి దేశ రాజధాని ఢిల్లీకి ఐదు టన్నుల బంగినపల్లి రకం మామిడి కాయలు ఎగుమతయ్యాయి. శనివారం రాత్రి విజయవాడ రూరల్ మండలం నున్న, రెడ్డిగూడెం మండల పుట్రేల గ్రామాల నుంచి 5 టన్నుల బంగినపల్లి రకం మామిడికాయలు మార్కెట్‌కు వచ్చాయి. నున్న మ్యాంగో మార్కెట్లో ప్రస్తుతం 63 మంది రైతులు వ్యాపారం చేస్తున్నారు. ట్రాక్టర్లలో పెద్ద సైజు బంగినపల్లి కాయలను తీసుకురాగా, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాయలను దిగుమతి చేశారు. ఏటా మార్చిలో మ్యాంగో మార్కెట్లో వ్యాపార లావాదేవీలను ప్రారంభిస్తారు. ఈ సీజన్‌లో పది రోజులు ముందుగానే కాయలు మార్కెట్‌కు చేరాయి. ఉగాది నుంచి పూర్తిస్థాయిలో వ్యాపారాలు జరిగే అవకాశాలున్నాయి. ఈ ఏడాది తొలిగా నున్న మార్కెట్‌కు ఢిల్లీ నుంచి సేట్లు వచ్చారు. అయితే, మామిడి ధరలను ఇంకా నిర్ణయించలేదు. కాయ సైజు పెద్దదిగా ఉండటంతో టన్ను ధర రూ.70 వేల నుంచి రూ.80 వేల వరకు పలికాయి. నున్న మార్కెట్‌కు ఏటా రెడ్డిగూడెం, చాట్రాయి, విస్సన్నపేట ప్రాంతాల నుంచే మామిడికాయలు వస్తుంటాయని మ్యాంగో గోయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. జిల్లాలో ఈఏడాది కావు తక్కువగా ఉండటంతో వ్యాపారం కూడా అంతంత మాత్రంగానే ఉండొచ్చన్నారు. ఆశించిన రీతిలో మామిడి కావు లేదని రైతులు చెబుతున్నారు. ముందెత్తులో పూత బాగానే ఉందని, పొగమంచు, వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో పూత రాలిపోయిందన్నారు. దీంతో లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కొనుగోలు చేసిన తోటల్లో నష్టం వచ్చే అవకాశం ఉందన్నారు. అన్ని పంటల మాదిరిగానే మామిడి పంటకు కూడా ప్రభుత్వమే ధర నిర్ణయించాలని రైతులు కోరుతున్నారు.

సుందరయ్యా...

నీవంటి వారు

ఏరయా...

గన్నవరం గతం

ఘనం...

వీక్షణం 8వ పేజీలో

మరో డిఎస్‌పితో విచారించాలి

టిడిపి నేత వర్ల రామయ్య

ప్రజాశక్తి - గన్నవరం : తమ పార్టీ కార్యాలయంపై ఇటీవల జరిగిన దాడి ఘటనపై డిఎస్‌పి విజయ పాల్ కాకుండా సమర్థుడైన మరో అధికారితో విచారణ జరిపించాలని టిడిపి సీనియర్ నేత వర్ల రామయ్య డిమాండ్ చేశారు. పోలీస్ అధికారులకు దమ్ము, ధైర్యం ఉంటే ముందుగా ఈ గొడవలకు కారణమైన ఎంఎల్‌ఎ వంశీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం గన్నవరంలో ఇటీవల దాడికి గురైన టిడిపి కార్యాలయాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వర్ల మీడియాతో మాట్లాడుతూ తమ కార్యాలయంపై వైసిపి గూండాలు చేసిన దాడి స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంగా పేర్కొన్నారు దొంగ, పోలీస్ కలిస్తే నేరాన్ని ఎవరు ఆపుతారని ప్రశ్నించారు. తాను ఫోన్ చేస్తుంటే తమ పార్టీకి చెందిన ఒక్క నాయకుడూ ఫోన్ తీయడం లేదని, గన్నవరం వచ్చి చూస్తే అందరూ అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయారని చెప్పారని, దీనికంతటికీ ఎంఎల్‌ఎ వంశీ, పోలీసు అధికారులే కారణమని అన్నారు. కార్లను తగబెట్టిన వారు, వాహనాలను, కార్యాలయాన్ని ధ్వంసం చేసిన వారు ఇక్కడే మీ సాలు తిప్పు తూ తిరు గు తున్నా రని, బాధితులైన టిడిపినాయకులు మాత్రం రాజమండ్రి జైల్లో మగ్గుతున్నారని అన్నారు. మరికొందరు ఇళ్లు వదిలి వెళ్లిపోయారన్నారు. ఇంతకంటే అరాచకం ఎక్కడైనా ఉంటుందాని ప్రశ్నించారు. సిఐ కనకారావుకు తగిలిన రాయి వైసిపి వారు విసిరిందని, కానీ టిడిపి వారు కొట్టినట్లుగా సిఐ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీనిపై విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. తప్పుడు కేసులు పెట్టిన ఏ అధికారినీ వదిలేది లేదన్నారు. జిల్లా ఎస్‌పి సైతం అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. వైసిపి గూండాలు తగలబెట్టిన కార్లను రాష్ట్ర మొత్తం ప్రజలకు చూపిస్తా మన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ కూడా గన్నవరంలోని టిడిపి కార్యాలయాన్ని పరశీలించారు. ఇలాంటి దశ్చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆమె కోరారు.

దాహం తీరేనా?

- వేసవిలో తాగునీటి సరఫరాకు ప్రణాళికలు
- అవసరమైన నిధులు రూ. 4.02 కోట్లు
- నిధులు లభ్యత, ఆచరణే కీలకం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

వేసవిలో తాగునీటి సరఫరాకు గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) విభాగం ప్రణాళికలు సిద్ధం చేసింది. నిధుల అవసరతపై ప్రభుత్వానికి నివేదిక పంపింది. సమ్మర్ క్రాప్ ప్రోగ్రామంలో భాగంగా ప్రతి గ్రామంలోని తాగునీటి పథకాలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాల్సిందిగా అధికార యంత్రాంగం

పంచాయతీలకు సూచిస్తోంది. ఈ ప్రణాళిక అమలుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం, పంచాయతీలు వ్యయాన్ని భరించడమే కీలకం కానుంది.

కృష్ణాజిల్లాలో మొత్తం 497 గ్రామ పంచాయతీలున్నాయి. వేసవిలో 343 శివారు గ్రామాలకు వాహనాల్లో 7,404 ట్రిప్పులు తాగునీటిని సరఫరా చేయాలి. దీనికిగాను రూ.3 కోట్ల 31 లక్షల 38 వేలు వ్యయం అవుతుందని అంచనా. ఏప్రిల్, మేలో చెరువులు నింపాల్సి ఉంటుంది. జిల్లాలో 266 తాగునీటి చెరువులున్నాయి. సగటున 65 శాతం నీటితో నిండి ఉన్నాయి. ఈఏడాది ఏప్రిల్, మేలో కాల్వల ద్వారా చెరువులను నింపాలి. 123 చెరువుల్లో నీటిని నింపడానికి ఆయిల్ ఇంజన్లు, మోటర్లు, పైప్‌లు ఏర్పాటు చేసుకోవాలి. దీనికిగాను రూ.70 లక్షల 95 వేలు అవసరం. మొత్తం రూ.4.05 కోట్ల నిధులతో వేసవి తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొం దించింది. ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేయాల్సి ఉంది.

గ్రామీ ణ ప్రాంతాల్లో 19 సీపీడబ్ల్యూ (సామూహిక రక్షిత నీటి పథకాలు) స్కీంలు, 901 పిడబ్ల్యూ స్కీంలు (రక్షిత నీటి పథకాలు) పనిచేస్తున్నాయి. 1463 బోర్‌వెల్స్ ఉన్నాయి. వీటిని సమ్మర్ క్రాఫ్ ప్రోగ్రాంలో భాగంగా అధికార యంత్రాంగం క్షుణంగా పరిశీలిస్తోంది. సమస్యలను గుర్తించి పంచాయతీలకు తెలియజేస్తోంది. పంచాయతీలు వీటిని పరిష్కరించాల్సి ఉంది. నిధుల లేమి కారణంగా రక్షిత మంచినీటి పథకాలకు కనీస మరమ్మతులు చేయలేని దుస్థితిలో పలు పంచాయతీలున్నాయి. ఈ క్రమంలోనే గత ఏడాది పామర్రు, గన్నవరం, గుడివాడ తదితర ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో అతిసార ప్రబలింది. ఈసమస్యలు తలెత్తకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

మైలవరంలో చోరీ

ప్రజాశక్తి-మైలవరం : ఇంటికి తాళం వేసి వుంటే చాలు పగలు రెక్కీ నిర్వహించి, రాత్రిపూట తాళాలు పగులగొట్టి ఇంట్లోని నగదును దొంగలు అపహరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఇటీవల మైలవరంలో వరుసగా జరుగుతున్నాయి. మైలవరం ఎస్.వి.ఎస్.నగర్‌లో వుంటున్న బూరుగుల కిషోర్ తమ ఇంటికి తాళాలు వేసి, శుక్రవారం ఉదయం వారి స్వగ్రామమైన దాసుళ్ళపాలెం వెళ్ళారు. ఇంటికి తాళం వేసి వుండడంతో, కొంతమంది దొంగలు శనివారం అర్ధరాత్రి సమయంలో ఇంటి తాళాలను పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగులగొట్టి 2లక్షల రూపాయలు నగదు, 40గ్రాముల బంగారు ఆభరణములను అపహరించారు. శనివారం ఉదయం ఇరుగు, పొరుగువారు తలుపులు తీసి వుండడాన్ని గమనించి కిషోర్‌కు సమాచారం అందించారు. కిషోర్ ఇంటికి చేరుకొని, ఇంటిని పరిశీలించగా డబ్బులు, నగదు కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మైలవరం ఎ.సి.పి రమేష్, సి.ఐ రమేష్, ఎస్.ఐ రాంబాబులు సంఘటనా స్థలానికి చేరుకొని, దొంగతనం జరిగిన వివరాలు సేకరించారు. బందరు నుండి క్లూస్ టీమ్ వచ్చి, సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రాంబాబు తెలిపారు.

బాలల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్

న్యాప్కిన్స్ అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు వినియో గించుకొని బాల బాలికలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాచినే నిపాలెం గ్రామ సర్పంచ్ రాధాకుమారి అన్నారు. శుక్రవారం మాచినేనిపాలెం మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరుణ వసతి గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. అనంతరం ట్రస్ట్ ఏర్పాటు చేసిన శానిటరీ న్యాప్కిన్సుని బాలికలకు అందించారు. సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యాప్తికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందని, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్కే జానీ, ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ బి నాగ సురేష్, ఏఎన్ఎం ఝాన్సీ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని ఆర్లపాడు, నెమలి గ్రామాల్లో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రెండవ దశ నాడు - నేడు పనులు నేటికీ ప్రారంభం కాలేదని గంపల గూడెం మండల జిల్లా పరిషత్ సభ్యుడు కోట సామ్యూల్ తెలిపారు. శనివారం మచిలీ పట్నం జిల్లా పరిషత్ లో జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరైన సామ్యూల్ పలు సమస్యలను సభ దృష్టిలో ఉంచారు. సాంకేతిక లోపాలతో ఆగిపోయిన ఆ పనుల వలన ప్రభుత్వం నుండి వచ్చిన సిమెంట్ కట్టలు పూర్తిగా గడ్డలు కట్టి నాశనమైనట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి వెంటనే పనులు జరిగే చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా నెమలి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 5 ఎకరాల ఆవరణ ప్రహరీ గోడ లేనందున అసాంఘిక కార్యాలపాలకు నిలయంగా మారిందని, దానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాదు స్థానికులు కొందరు అడ్డగోలుగా సదర స్థలాన్ని ఆక్రమిస్తున్నట్లు వివరించారు. పై విషయాలను పరిశీలించి వెంటనే కాంపౌండ్ వాల్ కు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ఢిల్లీ రావు, చైర్మన్ ఉప్పల హారిక, డిఇఓ లను కోరినట్లు శామ్యూల్ తెలిపారు

నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

: ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు ఆదివారం నాడు యదావిధిగా పని చేస్తాయని ఎపిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ విజయవాడ సూపరింటెండింగ్ అధికారి ఎ మురళి మోహన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...నేరుగా ఇంటి వద్ద నుంచే విద్యుత్ బిల్లులు చెల్లించే సదుపాయం విద్యుత్ సంస్థలు కల్పించాయన్నారు. విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు ఆదివారం కూడా పని చేస్తాయని, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

శిశువు మృతిపై కుటుంబ సభ్యుల నిరసన



ప్రజాశక్తి-మైలవరం : వైద్యురాలి నిర్లక్ష్యంతో పుట్టిన బిడ్డ చనిపోయాడని ఆరోపిస్తూ జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం బాధితురాలి బంధువులు ధర్నా చేపట్టారు. వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా బిడ్డ మృతి చెందాడని, డాక్టర్‌ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశంచేసి బాధితులకు నచ్చచెప్పడంతో వివాదం సద్దుమనిగింది. ఈ సంఘటన ఎన్.టి.ఆర్ జిల్లా, జి.కొండూరులో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కట్టుబడిపాలెంకు చెందిన చింతకాయల గోపి, గోపిశ్రీ దంపతులు. గోపి శ్రీకి నెలలు నిండడంతో జి.కొండూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో శుక్రవారం మధ్యాహ్నం చేరేందుకు వచ్చింది. ఆ సమయంలో వైద్యురాలు కళ్యాణి కవులూరులోని వెల్‌నెస్ కేంద్రంలో విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్ళింది. పిహెచ్‌సిలో అందుబాటులో వున్న ఎఎన్‌యం, స్టాఫ్ నర్సులు గోపి శ్రీని ఆసుపత్రిలో చేర్చుకున్నారు. ఈ క్రమంలో రాత్రి 10 గంటలు దాటిన తరువాత గోపిశ్రీ ప్రసవించింది. మగ పిల్లవాడు పుట్టినా చలనం లేకపోవడంతో స్టాఫ్ నర్సు వెంటనే ఆ బిడ్డను 108 వాహనంలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే బిడ్డ చనిపోయినట్లుగా అక్కడి వైద్యులు ధృవీకరించడంతో తిరిగి జి.కొండూరు పి.హెచ్.సికి చేరుకున్నారు.

వైద్యురాలిని సస్పెండ్ చేయాలి : స్థానిక పి.హెచ్.సి డాక్టర్ కళ్యాణి నిర్లక్ష్యం కారణంగా బిడ్డ చనిపోయిందంటూ బాధితులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు జి.కొండూరు పి.హెచ్.సి ఎదుట ధర్నా చేపట్టారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అంతర్జాతీయ ఎన్జీవో దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రెడ్డిగూడెం మండల కేంద్రంలో మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లీడ్ క్యాప్ డైరెక్టర్ డాక్టర్ కోనేరు సత్యప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమానికి మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవలందిస్తున్న 40 స్వచ్ఛంద సేవా సంస్థల సేవకులకు ముఖ్య అతిథులచే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోనేరు సత్యప్రియ మాట్లాడుతూ ప్రపంచ ఎన్జీవో దినోత్సవం అన్ని ప్రభుత్వేతర మరియు లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థలను సమాజానికి దోహదపడే వ్యక్తు లను గౌరవించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 300 మంది వృద్ధులు, వితంతువులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రమేష్, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, టిడిపి నేత ముప్పిడి నాగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రాబర్ట్, రెడ్డిగూడెం సర్పంచ్ రాణి, శ్రీరాంపురం సర్పంచ్ అట్లూరి శ్రీనివాసరావు,మరియు స్వచ్ఛంద సేవకులు మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కోయ సుధా, హ్యూమన్ రైట్స్ నేషనల్ ఫౌండర్ డా.బి.దాస్,ఏ జమలయ్య పాల్గొన్నారు.

భార్యపై కత్తితో దాడి

ప్రజాశక్తి-మైలవరం : భార్యను కత్తితో నరకడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం, గణపవరం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గణపవరం గ్రామానికి చెందిన గుంజి శ్రీను, మాధిలకు 12ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు కలరు. భర్త తరచూ మద్యం సేవించి, ఇంటికి వచ్చేవాడు. దీంతో భార్యభర్తలకు గొడవలు జరుగుతుండేవి. శివరాత్రి రోజున మద్యం త్రాగి ఇంటికి వచ్చిన భర్త, భార్యతో గొడవపడ్డాడు. అదేరోజు మైలవరం పోలీసు స్టేషన్‌లో మాధవి ఫిర్యాదు చేసింది. పోలీసులు శ్రీనును పిలిచి, కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ నేపధ్యంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో భార్యతో గొడవపడి శ్రీను ఇంట్లో ఉన్న కత్తితో భార్య మెడపై గాయపరిచాడు. ఇరుగుపొరుగువారు గమనించి ఆమెను మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె పరిస్థితి విషమంగా వుండడంతో విజయవాడకు తరలించారు. కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రాంబాబు తెలియజేశారు.

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్య పేట : ఎపిపి టిడి ఎంప్లా యీస్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు యల మంచిలి వెంకటేశ్వరావు సంస్మరణ సభ జగ్గయ్యపేట డిపో యూనియన్ అధ్యక్షులు కళ్యాణం కృష్ణారావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. పట్టణంలోని డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం వి ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ భానుమూర్తి, ఎంఎంయు కార్యదర్శి జి భాస్కర రావు, జి హనుమంతరావు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్ రావు, సెక్యూరిటీ హెడ్ గార్డ్ చంద్రశేఖర్, డిపో కార్యదర్శి ఆనంద్, డ్రైవర్ స్టేషన్ కార్యదర్శి షేక్ జిలాని, డిపో కమిటీ సభ్యులు మరియు యూనియన్ సభ్యులు పాల్గొని వైవి రావు చిత్రపటానికి నివాళులర్పించారు.

కోనేరు కుటుంబానికి ఎంపి పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : ఎనికేపాడు మాజీ సర్పంచ్ కోనేరు శివరామకృష్ణ(పెద్దబాబు)కుటుంబాన్ని విజయవాడ ఎంపి కోనేరు నాని పరామర్శించారు. గన్నవరం పార్టీ ఆఫీస్ పై దాడి, రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోనేరు సందీప్ కారు దహనం, అలాగే సందీప్ పై పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, అటెంటివ్ మర్డర్ కేసు గురించి తెలుసుకున్న కేశినేని నాని శివరామకృష్ణారావు, సందీప్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కోనేరు వెంకటనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గోగం వెంకట బాల కోటేశ్వరరావు, పొదిలి లలిత మరియు వార్డు సభ్యులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : వెలంపల్లి

ప్రజాశక్తి -వన్‌టౌన్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ, చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక 43వ డివిజన్ లోని 126వ సచివాలయం పరిధిలో 188వ రోజు శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ అందరికీ అన్ని సంక్షేమ పథకాలు ఇవ్వడం కోసమే ప్రజల వద్దకు వెళ్తున్నామన్నారు. రోడ్లు అన్ని అభివృద్ధి పరుస్తున్నామన్నారు. నాణ్యమైన మంచినీరు అందించడానికి నూతన పైపులను వెస్తున్నామన్నారు. అర్హత వున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ బాపటి కోటిరెడ్డి, డివిజన్ నాయకులు కార్యకర్తలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

బిసిలకు రాజ్యాధికారం కల్పిస్తున్న ఘనత సిఎం జగన్‌దే..

ప్రజాశక్తి - భవానీపురం : బిసిలకు రాజ్యాధికారం కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అన్నారు. గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు బీసీలు - జగనన్న ప్రభుత్వం ప్రాధాన్యత అనే అంశం పలు బీసీ సంఘాలతో శనివారం రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చ నిర్వహించారు. తోలేటి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన బిసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆద్యంతం చర్చ జరిగింది. చర్చ వేదికలో చైర్మన్ తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలోనే బీసీలను రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. చట్టసభల్లో 65 శాతం పైగా బీసీలకు అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బుద్దా నాగేశ్వరరావు, బీసీ ఇంటర్ నేషనల్ అధ్యక్షులు ఎన్.వి. రావు, ఎం.బి.సి. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.వి.ఎస్.ఎన్. మూర్తిచ, రాష్ట్ర రజక సంఘాల గౌరవాధ్యక్షులు డా. రాచకుండ జాన్‌బాబు, బి.సి. మహిళా సంఘం కన్వీనర్ షేక్.నాగూర్ బి, ఆర్.టి.సి.బీసీ ఉద్యోగుల సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు యస్.పి.శేషగిరిరావు, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాధం సత్యనారాయణ పాల్గొన్నారు.

గుండెపోటుతో చెవిటికల్లు ఉప సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల : చెవిటికల్లు ఉప సర్పంచ్ రెంటపల్లి శ్రీనివాసరావు (47) గుండెపోటుతో శుక్రవారం సాయంత్రం మృతిచెందారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే శ్రీనివాసరావు పొలంలో వేసిన పంటకు నీళ్లు పెట్టటం కోసం శుక్రవారం సాయంత్రం కంచికచర్ల నుంచి పొలానికి వెళ్లారు. గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతిచెందారు. శ్రీనివాసరావు మృతదేహాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు శనివారం సందర్శించి నివాళులర్పించారు. శ్రీనివాసరావుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గ్రామ సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి, వైస్ ఎంపిపి వెలగలేటి మాధవి, వైసిపి నాయకులు వెలగలేటి బాబు, బుడ్డి సత్యం, చిన్నంశెట్టి సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడిగా (చేనేత విభాగం) పెంటి శ్రీనివాసరావు ఎన్నికైన సందర్భంగా శనివారం పట్టణంలోని రాష్ట్ర డిబిఎఫ్ కార్యాలయంలో అంగడాల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా వైకుంఠరావు, కుంభం వెంకట్, పచ్చిపాల నాగేశ్వరరావు యాదవ్, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుడివాడకు రాత్రి బస్సు నడపాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ నుండి గుడివాడకు ఆర్టీసీ డిపో నుండి బస్సు నడపాలని పలువురు ప్రయాణికులు సూచించారు. శనివారం అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ కె.హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 16 మంది ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు అందజేశారు. 7 గంటలకే గుడివాడ నుండి అవనిగడ్డకు, అవనిగడ్డ నుండి గుడివాడకు బస్ సర్వీసులు నిలిపేయటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. తప్పనిసరిగా రాత్రి 7 గంటల తర్వాత కూడా బస్ సర్వీసులు నడపాలని ఫోన్ ద్వారా డిఎంను కోరడంతో ఆయన ప్రయాణికుల అభిప్రాయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారి సూచనల మేరకు ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

లింగ వివక్షపై బుర్రకథతో ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని వేకనూరు పిహెచ్‌సి పరిధిలోని సచివాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా ప్రచార

కళాజాత ప్రచారంలో పాల్గొన్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 1994, 1996 చట్టం అమలు విధానం, లింగ ఎంపిక నిషేధంపై గ్రామస్తులకు కళాజాత బుర్రకథ ప్రదర్శనతో అవగాహన కల్పించారు. శనివారం వేకనూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాభారతి బృందం సభ్యులు ఎం.శేఖర్ బాబు ఆధ్వర్యంలో లింగ వివక్షపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేకనూరు పిహెచ్‌సి, సచివాలయం సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు

చిరుధాన్యాలతో ఆరోగ్యం

ప్రజాశక్తి-ఘంటసాల

చిరు ధాన్యాలతో కూడిన విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ సులువుగా చేసుకోవచ్చునని, వాటిని స్వీకరించటం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించగలమని కెవికె ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత అన్నారు. ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రంలో చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. వివిధ రకాల చిరుధాన్యాల గురించి శ్రీలత వివరించి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఎంపికైన 2023 ప్రాముఖ్యతను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి.కృష్ణవేణి మాట్లాడుతూ చిరుధాన్యాలతో లభించే పోషకాలను, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. కొర్రలతో పాయసం, గారెల తయారీ విధానాన్ని వివరించి తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.రేవతి, డా.నవీన్, డాక్టర్ వెంకటలక్ష్మి, 30 మంది మహిళలు పాల్గొన్నారు.

రమ కుటుంబానికి రూ.20 లక్షలివ్వాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

శ్రీకాకుళం జిల్లాలో పిల్లలకు వంట చేస్తుండగా అగ్ని ప్రమాదంలో మృతిచెందిన మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు మలిపెద్ద రమకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలని సిఐటియు పెదపారుపూడి మండల కార్యదర్శి ఉప్పాల అనూష డిమాండ్‌చేశారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో సిబ్బందికి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం కార్మికులు జె.విజయ, శ్రీ రజిత, వెంకటలక్ష్మి, మమత, టి.సమాధానం, బి.రమణమ్మ, ఎం.ధనలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చిన్నచూపు'

ప్రజాశక్తి-గుడివాడ

ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఎపి ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫరీద్‌బాషా, గోగుళ్లమూడి రాజేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎన్‌జివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగుల డిమాండ్ల

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సాధనకు ఎంతవరకైనా వెళ్తామన్నారు. ఎఐఎస్‌జిఇఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే రాష్ట్రస్థాయి సదస్సులో పెద్ద సంఖ్యలో ఉద్యోగ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం బాధాకరమని, ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనలో రాజీలేని పోరాటాలు తప్పవన్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణతో పాటు 7ప్రధాన డిమాండ్ల సాధించేందుకు రాష్ట్ర ఏపీ ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో విజయవాడ గవర్నర్ పేటలోని, మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్యచే రాష్ట్ర స్థాయి సంయుక్త సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసోసియేట్ అధ్యక్షుడు కె.పి రావు, జిల్లా నాయకులు అప్పారావు, మహేష్ పాల్గొన్నారు.

దళిత యువకునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల పరిధిలోని పుచ్చగడ్డలో దళిత యువకునిపై దాడి చేసిన దొక్కు సోమరాజును కఠినంగా శిక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి

బాధితుడిని పరామర్శిస్తున్న యార్లగడ్డ మధు తదితరులు

యద్దనపూడి మధు డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు బాపనయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎడ్ల బండిని తీయమన్నందుకు అదే గ్రామానికి చెందిన దళిత యువకుడు బొంతు గణేష్ పై దాడి చేయటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. దళితులపై నేటికీ వివక్షత కొనసాగుతోందని సిపిఎం మండల కమిటీ సభ్యుడు లంకపల్లి సత్యం వివరించారు. దళితులపై దాడి చేయటం ఇది మూడోసారి అని గుర్తు చేశారు. గ్రామంలో దళితులకు రక్షణ కల్పించాలని, గాయపడిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కమిటీ సభ్యులు మహమ్మద్ కరిముల్లా పాల్గొన్నారు

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఎస్వీఎల్ క్రాంతి కళాశాల కరస్పాండెంట్ డి ఉమామహేశ్వరరావు సూచించారు. శనివారం ఆ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

చదువుతున్న విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ఫేర్వెల్ ఫంక్షన్ నిర్వహించారు. కరస్పాండెంట్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. అందుకోసం పట్టుదల, కృషితో లక్ష్యం సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా గతేడాది మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఎంపీసీలో 470కు 464 మార్కులు సాధించిన డి అనురాధకు రూ.5000 బహుమతి అందజేశారు. 463 మార్కులు సాధించిన టి.తేజస్వినికి రూ.4000, 462 మార్కులు సాధించిన బి హిందూ జాకు రూ.3000 బహుమతి అందజేశారు. సిఇసి గ్రూపులో 500కు గాను 477 మార్కులు సాధించిన కేటీవి రమాదేవికి రూ.4000, 474 మార్కులు సాధించిన పి శ్రీవల్లికి రూ.3000, 462 సాధించిన ఎల్.మానసకి రూ.2000 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర మిత్ర, హరికృష్ణ విద్యార్థులకు ధ్యానం గురించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.నాగేశ్వరరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా పోలీస్ వెల్ఫేర్ సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

జిల్లా గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీస్ వెల్ఫేర్ సంఘం కార్యవర్గ ఎన్నిక శనివారం నిర్వహించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మహాలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం అధ్యక్షులు షేక్ సోనీ, జనరల్ సెక్రటరీ షమీం ఉన్నీసా, కోశాధికారి యార్లగడ్డ ధనలక్ష్మి, స్పందన జంజం, వైస్ ప్రెసిడెంటు సుదీప్తి, అడిషనల్ జనరల్ సెక్రెటరీ హిమజ మీగడ, అస్సోసియేట్ ప్రెసిడెంట్ సాజిదా బేగం, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆదిలక్ష్మి, పసుమర్తి శాంతి, మెండు రాధిక, నడకుదుటి నవీన, జాయింట్ సెక్రటరీ బాతుపల్లి రేణుక, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాణావత్ రత్నకుమారి, కార్యవర్గ సభ్యులు ప్రతిభ లింగం, మండపాక శివలీల నూతనంగా నియమితులయ్యారని పేర్కొన్నారు. విరంతా మహిళా పోలీసుల సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తారని మహాలక్ష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రటరీ డి.మధులత, మల్లెల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉగాదిలోగా గృహ నిర్మాణాలు పూర్తి : ఎంపిడిఓ ఆదేశం

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలోని జగనన్న హౌసింగ్ లే-ఔట్‌లో శనివారం ఎంపీడీవో వెంకటరమణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే బేస్మెంట్ వేసి వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణ లబ్దిదారులు ఉగాది సమయానికి గృహప్రవేశాలు చేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

ఎపి కౌలు రైతుసంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శివనాగేంద్రం

ప్రజాశక్తి-పమిడిముక్కల

గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న రైతుల ధాన్యం బకాయిలను తక్షణమే వారికి చెల్లించాలని ఎపి కౌలు రైతుసంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రం రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారంనాడు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ధాన్యం అమ్మిన రైతులకు పది రోజుల్లో డబ్బులు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆచరణలో మూడు నెలలు గడుస్తున్నా

ఇవ్వకపోవటంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ఈ ఏడాది అపరాల పంట కూడా చేతికి అందక రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ విషయమై తక్షణమే స్పందించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రప్రభుత్వం ధాన్యం బకాయిలు సకాలంలో విడుదల చేయకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ముగిసిన మత్స్య ఉత్పత్తులపై శిక్షణ

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రంలో చేపలు, రొయ్యలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జాతీయ మత్స్య మండలి - హైదరాబాద్ వారి సహకారంతో ఈ శిక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా.పి.శ్రీలత మాట్లాడుతూ చేపలు, రొయ్యలతో విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి అమ్మటం ద్వారా ఆదాయం పొంది ఆర్థిక పురోగతి సాధించాలని అభిలాషించారు. మత్స్య విభాగ శాస్త్రవేత్త జె.యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా మహిళలకు విలువ ఆధారిత ఉత్పత్తుల విషయంలో శిక్షణ అవసరమైన వారికి శిక్షణ ఇస్తామని తెలిపారు. చేపల పచ్చడి, రొయ్యల పచ్చడి, ఫిష్ బాల్స్, చేపల కట్లెట్, ఫిష్ వడియాలు, చేప మురుకులు, ఫిష్ ఫింగర్స్ తయారు చేయటంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.రేవతి. డా.నవీన్, డా.వెంకటలక్ష్మి, 30 మంది మహిళలు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులపై అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల

పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ మండల పరిధిలోని గోగినేని పాలెం జడ్పీహెచ్ఎస్ స్కూలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పి.ప్రభాకర్ బాబు మాట్లాడుతూ ధూమపానం చేయటం వల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఊపిరితిత్తులు పూర్తిగా పాడైపోతాయన్నారు. గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని, మానసిక ఒత్తిడి లోనై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వివరించారు. గుట్కా, ఖైనీ, సిగరెట్ వంటివి స్వీకరించి అనారోగ్యబారిన పడిన వారి కుటుంబాల దుస్థితి దయనీయంగా ఉందన్నారు. విద్యార్థులు పొగాకు ఉత్పత్తులపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తో వాటికి దూరంగా ఉంటే ఆరోగ్యవంతులుగా జీవించగలమని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్లకార్డులు అందజేసి పొగాకు వల్ల కలిగే నష్టాలను ప్రదర్శనా పూర్వకంగా ఉపాధ్యాయులు వెంటనే వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబును అరెస్టు చేయాలి : వైసిపి

గుడివాడ : అవగాహన లేకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే వర్ల రామయ్యలు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలపై రాద్ధాంతం చేస్తున్నారని జాతీయ దళిత జేఏసీ చైర్మన్ పెరికే వరప్రసాదరావు విమర్శించారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గన్నవరం సీఐ కనకారావు కుల ధ్రువీకరణపై నానా రాద్ధాంతం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ వైసిపి అధ్యక్షుడు మట్ట జాన్‌విక్టర్, ఎస్సీ నాయకులు చంద్రపాల్, మామిళ్ళ ఎలీషా, వెంపటి సైమన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి-నందిగామ : నందిగామలో అక్రమ ఇసుక మాఫియా దందా నడుస్తోంది. ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం తెలిసినా అధికారులు నిద్ర మత్తులో జోగుతున్నారు. సామాన్యుడు ఇళ్ళు నిర్మించుకోవటానికి ట్రాక్టరు ఇసుక రూ.6 వేలు చొప్పున కొనుగోలు చేయాల్సి వస్తోంది. అర్ధరాత్రి సమయంలో మాగల్లు, కంచల ఇసుక క్వారీల ద్వారా అనధికారికంగా ఇసుక లారీ ల ద్వారా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు తరలివెళ్తోంది. చిన్న చితక వ్యాపారాలు చేసే వారిపై కొరడా ఝుళిపించే అధికార యంత్రాంగం వీరి పట్ల సానుభూతి ,దయ చూపించడం ఆశ్చర్యం కలుగుతుంది. ఒక మెట్రిక్ టన్ను ఇసుక 2 నుండి 3 వేల రూపాయల ధర పలుకుతుండగా ప్రతి రోజు 150 నుండి 200 వరకు బారి వాహనాలతో ఒక వాహనానికి షుమారు గా 35 నుండి 40 టన్నుల ఓవర్ లోడు తో ఇతర రాష్ట్రాలకు ప్రతి రోజు తరలిపోతుంది. కేవలం రెండు రోజుల క్రితం తెలంగాణ సరిహద్దు వద్ద స్థానిక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే వాటిని నిలుపుదల చేయగా కేవలం నామమాత్రపు చర్యలు తీసుకుని సిండికేట్ వారికి అధికారులు సహకరించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుకు

అక్రమ రవాణా అరికట్టాలని ప్రతి పక్ష టీడిపి నాయకులు నందిగామ ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేసినా అధికారులలో చలనం రావటం లేదు. జెపి కంపెనీ ద్వారా నడుస్తున్న ఇసుక రవాణాకు ఉప కాంట్రాక్టర్లుగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. గత నెలలో నెలకు 21 కోట్లు చెల్లించే విధంగా ఒక అధికార పార్టీ ఎంఎల్ఎ పాడుకోగా, నష్టం జరుగుతుందని ప్రచారం చేసుకోవటంతో మరో అధికార పార్టీ ప్రజాప్రతినిధి నెలకు 18 కోట్లు పాడుకున్నారని వినికిడి. కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు నిర్వహణ చేస్తున్నట్టు సమాచారం. జిల్లా వ్యాప్తంగా కొత్తపేట, మాగల్లు,కంచల,ఇందుగుపల్లి, రావిరాల తదితర క్వారీల నుండి అనధికారికంగా ఇసుకు అక్రమ రవాణా తెలంగాణ తరలివెళ్ళుతున్న అధికారులు స్పందించటం లేక పోవటంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. గత డిసెంబర్ నాటికే ఇసుక రవాణా గడువు ముగిసినా ఏలా తోలుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

'నాగార్జున' కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు సీనియర్ విద్యార్ధులకు ఇచ్చిన వీడ్కో లు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. బైపాస్ రోడ్డు సమీపంలో గల హెచ్ట్ హోమ్ లో శనివారం వీడ్కోలు సభను ద్దేశించి కళాశాల చైర్మన్ వి.నాగేశ్వరరా వు, ప్రిన్సిపాల్ కె.శేషగి రిరావు, డైరెక్టర్లు తూము సూరిబాబు, దొరిశాల హను మంతరావు, నాగార్జున ఉన్నత పాఠశా ల ప్రిన్సిపాల్ కె.నరసింహారావులు మా ట్లాడుతూ రెండవ సంవత్సరం చదువు ముగించుకుని ఉన్నత చదువుకు వెళ్లే విద్యార్థులు లక్ష్య సాధన కోసం ప్రణా ళికలు రూపొందించుకోవాలని సూచిం చారు. అనంతరం విద్యార్థులు నిర్వ హించిన వివిధ సాంస్కతిక కార్యక్ర మాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మెస్ ఛార్జీలు రూ.2500 ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ : సంక్షేమ హాస్టల్లో మెస్ ఛార్జీలు నెలకు 2500 పెంచాలని ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్ డిమాండ్ చేశారు. శనివారం నందిగామ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో గోపి నాయిక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ గురుకుల హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు నామమాత్రంగా పెంచిందన్నారు. కరోనా తర్వాత నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మేస్ చార్జీలు నామాత్రంగా పెంచడం తగదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సంక్షేమం హాస్టల్లో పౌష్టికాహారం అందాలంటే నెలకి 2500 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, అదేవిధంగా గత రెండేళ్ల నుండి కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడం లేదని వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు పార్టీ రవికుమార్,ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు వేల్పుల వంశీ,మార్కాపుడి రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు వార్డు వాలంటీర్ల ఎంపిక

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక సత్యనారాయణపురం సర్కిల్-2 కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగే వార్డ్ వాలంటీర్ల అభ్యర్థుల ఎంపిక కోసం అన్ని సర్టిఫికెట్లతో హాజరుకావాలని వార్డు సెక్రటేరియట్స్ స్పెషలాఫీసర్, అదనపు కమిషనర్ ప్రాజెక్టు ఎం సత్యవతి తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వార్డు వాలంటీర్ల అభ్యర్థుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు. సత్యనారాయ ణపురం, సర్కిల్-2 కార్యాలయంలోని జోనల్ కమిషనర్ కార్యాల యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్ 8185933187కు సంప్రదించాలని కోరారు.

దుర్గగుడిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి -వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి ఆలయంలోని వివిధ విభాగాలు, కౌంటర్లను ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, భక్తులతో మాట్లాడి ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా నాగపుట్ట వద్ద ఉన్న ప్రసాదం కౌంటర్, ఆర్జిత సేవ కౌంటర్, దర్శనం క్యూ లైన్‌లు, తాగు నీరు ఏర్పాటు, ప్రసాదం తయారీ, 6వ అంతస్తులోని మెయిన్ స్టోర్‌ను పరిశీలించారు. ప్రసాదం తయారీ కేంద్రం వద్ద ప్రసాదం ముడి సరుకులు, నాణ్యత, బరువు, శానిటేషన్ పరిశీలించారు. టెండర్ శాంపిల్స్ ప్రకారమే ప్రసాదం తయారీ ముడి సరుకులు ఉండాలని తెలిపారు. ప్రసాదం తయారీ, పంపిణీ పర్యవేక్షణకు పాలకమండలి సభ్యులు చింకా శ్రీనివాస్‌ని నియమించామని చైర్మన్ తెలిపారు. అర్చకులతో మాట్లాడి వారి సలహాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భక్తులతో మర్యాదగా నడుచుకోవాలని తెలిపారు. అమ్మవారి ఆలయం వద్ద క్యూలైన్లో ఉన్న భక్తులతో మాట్లాడి దర్శనం మరియు ఇతర ఏర్పాట్లు గురించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులు సంతప్తిని వ్యక్తపరిచారు.

ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభం :

మహామండపం ఏడవ అంతస్తు నందు ఈరోజు ధర్మపదం వేదిక నందు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. పలువురు భక్తులు ఈ ఉచిత కంటిపరీక్ష శిబిరాన్ని వినియోగించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కష్ణ, బుద్దా రాంబాబు, చింకా శ్రీనివాసులు, ఆలయ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సాంస్కతిక కార్యక్రమాల్లో పాల్గన్న విద్యార్థినులు

అమ్రితసాయిలో ఘనంగా 'కల్చరల్ ఫెస్ట్'

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కల్చరల్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే మరియు థర్డ్ ఇయర్ విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్ వెల్ కార్యక్రమాలను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల లో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ క్లబ్స్ ద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని , తద్వారా వారిలో లీడర్ షిప్ మరియు మేనేజింగ్ స్కిల్స్ తో పాటు ఆత్మ విశ్వాసం వంటి అంశాలు పెంపొందించు కోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ నత్యాలను, నాటికలను, పలు చలన చిత్రాల గీతాలను , పాటలను ఆలపించి ప్రదర్శించారు. ముఖ్యంగా రీమిక్స్ సాంగ్స్ కు విద్యార్థులు ఉత్సాహం తో కేరింతల తో స్టెప్స్ వేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం బి.టెక్ మరియు పాలిటెక్నిక్ క్లాస్ టాపర్స్‌కు, సెక్షన్ టాపర్స్ కు ప్రశంసాపత్రాలు, మొమెంటోస్ అందచేశారు. అలాగే కళాశాల లో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ విభాగాలలో విశిష్ట ప్రతిభ చూపిన అధ్యాపకులకు మొమెంటోస్, ప్రశంసాపత్రాలతో పాటు నగదుబహుమతు లను అంద చేసారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాల పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో గురుకుల పాఠశాలను నందిగామ 16వ కృష్ణా జిల్లా న్యాయస్థానం జిల్లా జడ్జి వి శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు పొందుతున్న వసతులు మౌలిక సదుపాయాలు గురించి తెలుసు కున్నారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు. పట్టుదలతో క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ర్యాంకులు సాధించి తమ భవిష్యత్తును బంగారు బాటగా వేసుకోవాలని కోరారు. ఈ

సమస్యల అడిగి తెలుసుకుంటున్న జడ్జి

కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్ పాల్గొన్నారు.

కేంద్రం విధానాలపై నిరసన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : సిపిఎం పెనగంచిప్రోలు మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ పాత సినిమా హాల్ సెంటర్‌లో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వల్లభదాసు గురవయ్య మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన మోడీ నాయకత్వాన కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు నష్టం చేస్తూ ,కార్పొరేట్లకు మేలు చేస్తూ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని అన్నార. గత రెండేళు ్లగా కరోనా ప్రభావంతో అల్లాడిన కార్మికులకు, ఉద్యోగులకు, రైతులకు ,మహిళలకు, యువతకు, వివిధ సామాజిక తరగతులకు, సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెట్‌లో మేలు జరుగుతుందని పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయని విమర్శించారు. రాష్ట్ర విభజన తో నష్ట పోయిన మన రాష్ట్రంకు విభజన చట్టం హామీలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు లేవని, వాటిని సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ధారా నాగేశ్వరరావు ఎర్రబోల్ రామారావు బాలు నాయక్ అంకులు వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మంచిని సహించలేకపోతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-మోపిదేవి

రాష్ట్రంలో జరుగుతున్న మంచి పనులను తెలుగుదేశం పార్టీ నేతలు సహించలేకపోతున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. మోపిదేవి-1 గ్రామ సచివాలయ పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నాటితో ముగిసింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మోపిదేవి వార్పు, అంబేద్కర్ నగర్ కాలనీలో రమేష్ బాబు

మోపిదేవిలో పర్యటిస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ఇంటింటికి తిరుగుతూ ఆ కుటుంబం పొందిన లబ్ధిని వివరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు కాలనీవాసులు డ్రైనేజీ, రోడ్ల సమస్యలను రమేష్ బాబు దృష్టికి తీసుకొచ్చారు. మోపిదేవి మండల వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ మత్తి వెంకట సత్యనారాయణ, సర్పంచ్ నందిగం మేరీ రాణి, ఎంపీటీసీ సభ్యులు కారుమూరి శివ నాగరాజు, కార్యదర్శి కమిలి త్రిపుర సుందరిల ఆధ్వర్యంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు, ప్రముఖులు నందిగం అభిషేకరావులు పర్యవేక్షించారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటివైద్య శిబిరం

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక మండల పరిధిలోని ఏటిమొగ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సాయిదుర్గా

వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది

కంటి హాస్పిటల్, కళ్ళజోళ్ళ షాపు నాగాయలంక వారి ఆధ్వర్యంలో ఏటి మొగ గ్రామపంచాయతీ సర్పంచ్ నాయుడు ఉమాదేవి, ఎంపీటీసీ విశ్వనాథపల్లి నాగలక్ష్మి సారధ్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఏటి మొగ, చిన్న కమ్మవారిపాలెం, పెద్ద కమ్మవారిపాలెం, పెదపాలెం పరిసర ప్రాంత ప్రజలు 120 మంది హాజరు కాగా వారికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు, ఐ డ్రాప్స్ అందించారు. వీరిలో 16 మంది ఐఒఎల్ ఆపరేషన్లకు ఎంపికయ్యారని వైద్యులు తెలిపారు. కంటి వైద్య నిపుణులు చంద్రశేఖర్, శరత్, ఉమా శ్రీ, సబీర్, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్‌కు దేహశుద్ధి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పంచాయతీ పరిధిలోని సచివాలయం 3 లో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాంబాబు అనే వ్యక్తికి శనివారం కొంతమంది మహిళలు దేహశుద్ధి చేశారు. వివరాల్లోకి వెళ్తే సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళ వాలంటరీ పెళ్లి చెడగొట్టాడు. పెళ్ళికొడుకు ఇంటికి వెళ్లి లేనిపోని ఆరోపణలు చేయడంతో పెళ్లి ఆగిపోయింది. గన్నవరం సచివాలయానికి వచ్చి రాంబాబుపై మహిళా వాలంటరీ కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేశారు.

వెల్ఫేర్ అసిస్టెంట్‌కు దేహశుద్ధి చేస్తున్న మహిళలు

టిడిపి గన్నవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా కొనకళ్ల

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా), గన్నవరం

టిడిపి గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మాజీ ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావుకు బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గన్నవరం నియోజకవర్గంలో వైసిపి ఆగడాలు, వంశీ అనుచరుల వీరంగాలకు కళ్లెం వేసేందుకు తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మంగా వ్యవహరిస్తుందని ఈ నియోజకవర్గంపై టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించడంతో నియోజకవర్గంలో నూతన కమిటీని శనివారం ఏర్పాటు చేశారు . ఈ కమిటీకి కో -ఆర్డినేటర్ గా మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావును నియమించగా కమిటీలు సభ్యులుగా బచ్చుల సుబ్రమణ్యం, జాస్తి వెంకటేశ్వరరావు, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, దయాల రాజేశ్వరరావు, గొడ్డర్ల చిన్న రామారావు నియమితులయ్యారు. ఇటీవల

గన్నవరం నియోజకవర్గంలో చోటు చేసుకున్న పరిణామాలు తదనంతర పరిస్థితులు బాధితులైన టిడిపి నాయకుల పై అక్రమ కేసులు వగైరా అంశాలను పరిగణలోకి తీసుకొని పార్టీ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు . ఈనెల 24న గన్నవరం నియోజకవర్గంలో పర్యటించిన చంద్రబాబు నాయుడు పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలతో సమావేశం సమావేశం నిర్వహించారు. టిడిపి ఎవరి బెదిరింపులకు తలొగ్గదని వైసిపి నాయకులతోపాటు సీఎం జగన్మోహన్ రెడ్డి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తదితర ఆ పార్టీ నాయకులపై బాబు ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు . ఈ నేపథ్యంలో నియోజవర్గానికి నూతన కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీకి మాజీ పార్లమెంట్ సభ్యులు, మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావును ఎంపిక చేశారు.

చెత్తతో చెరువు పూడ్చివేస్తున్నారు : కౌన్సిలర్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు నగరపంచాయతీ పరిధి ఎగినపాడు రోడ్డులో ఊర చెరువు చెత్తతో నింపి పూడ్చి వేయడమే కాక తగుల బెడుతున్న చెత్త నుంచి వస్తున్న పొగతో ప్రమాదాలు జరుగుతున్నాయని 20వ వార్డు కౌన్సిలర్ పంద్రాజు సుధారాణితోపాటు పలువురు కౌన్సి లర్లు ఆందోళన వ్యక్తంచేశారు. నగరపంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో చెరువు కట్టచుట్టూ చెత్త డంపింగ్ తో పాటు ప్రధాన రహదారుల్లో డివైడర్ పై ఉన్న విద్యుత్ స్తంభాలకు ప్రమాదకరంగా ఫెక్సీలు, బ్యానర్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకుని జరిమానా విధించాలని సూచించారు. ఎగినపాడు చెరువుకట్టపై పట్టణంలో సేకరించిన చెత్త పోయడం వల్ల పూడుకు పోతుందని, చెత్త తగుల బెట్టడంతో వచ్చే పొగవల్ల రోడ్డుపై వెళ్లేవారు ప్రమాదాలకు గురవుతున్నారని సుధారాణి, సుధాకర్ ఆందోళన వ్యక్తంచేశారు. డివైడర్‌పై ఉన్న విద్యుత్ స్తంభాలకు విచ్చలవిడిగా కడుతున్న బ్యానర్ల వల్ల స్తంభాలకు ఉన్న ఎల్ఈడీ విద్యుత్ తోరణాలు పాడుచేస్తూ నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని వైస్‌చైర్మన్ సోలె సురేశ్ బాబు, ఇతర కౌన్సిలర్లు సూచించారు. వీరమ్మ తిరునాళ్లకు నగరపంచాయతీ ఎంత డబ్బు ఖర్చు చేసింది, ఎంత ఆదాయం వచ్చిందని సుధారాణి అధికారుల ను ప్రశ్నించగా కమిషనర్ పి.వెంకటేశ్వరరావు వివరాలు తెలియజేశారు. త్రాగునీటి సరఫరాకు విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్న పరిస్థితుల్లో కుళాయి పన్ను పెంపుకు అందరూ అభిప్రాయాలు తెలపాలని చైర్మన్ సూచించారు.

విన్నకోటలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని మండలంలోని విన్నకోట గ్రామంలో గుడివాడ నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. శేరీదగ్గుమిల్లు గ్రామానికి చెందిన కొల్లూరి యోహాను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై నడవలేని పరిస్థితిలో ఉన్నారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ జన్ను లక్ష్మీరాణి ఈ విషయాన్ని వెంటేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన తీసుకురాగా మండల పార్టీ నాయకుల ద్వారా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటప్రోలు ఆదినారాయణ, పాలేటి ఆంజనేయులు, బెజవాడ కిషోర్, పెనుమాల కాంతారావు, గొట్టపు శ్రీనివాస్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** పాత ఎడ్లంక గ్రామంలో రెండోరోజైన శనివారంనాడు 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టి బాబు, మాజీ ఎంపీపీ బం డే నాగ వెంకట కనకదుర్గ, బండే రాఘవ, విశ్వనాథపల్లి పాప, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బాబావలి, లుక్కా శ్రీనివాసరావు, ఘంటసాల కన్నయ్య, గ్రామ పార్టీ నాయకులు కొల్లూరి వాసు, మైనేని సత్యంబాబు, గోవా ఏసు, ఒడుగు రవి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో

అవనిగడ్డలో

దీవి చిన్మయకు జాతీయస్థాయిలో వంశ వైద్య విభూషణ అవార్డు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు మండలం ఉయ్యూరు నగర పంచాయతీకి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, స్వర్ణపతక గ్రహీత డాక్టర్ దీవి చిన్మయకు జాతీయస్థాయిలో వంశ వైద్య విభూషణ అవార్డ్ అందుకున్నారు. చెన్నై పట్టణంలోని గ్రీన్ పార్క్ హోటల్లో శుక్రవారం శ్రీ ఆయుర్వేదిక్ వంశవైద్య 2023 పురస్కారాలను అందజేశారు. రాష్ట్రం నుండి వంశపారంపర్య ఆయుర్వేద వైద్య వృత్తిని నిర్వహిస్తున్న ఆయుర్వేద వైద్యులకు పురస్కారాలను అందించారు. చిన్మయకు ఆయుర్వేద వైద్య విభూషణ్ అవార్డు

అవార్డును స్వీకరిస్తున్న దీవి చిన్మయ

లభించింది. ఆయుర్వేదోద్ధారక పండిత దీవి గోపాలాచార్యులు 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వేదిక్ హెల్త్ కేర్ సెగ్మెంట్ చెన్నయ్ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూణే తిలక్ ఆయుర్వేదిక్ కాలేజీ ప్రొఫెసర్ ఆయుర్వేద త్రిఖండ భూషణ్ డాక్టర్ దిలిప్ గార్గిల్, నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ దీవి జయశ్రీ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో శ్రీ ఆయుర్వేదిక్ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీకృష్ణ, కేరళ కోటికాల్ వైద్య ప్రముఖులు డాక్టర్ పి.ఎం.వారియర్, గుజరాత్ ఆయుర్వేదిక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ముఖుల్ పటేల్, ఎం.జి.ఆర్ మెడికల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సుధా శేషయ్యన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిమెంట్లు లేకుండా షాపుల్లో వ్యాపారాలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండల పరిషత్‌కు చెందిన రాజీవ్‌గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ షాపులకు సంభవించి లీజుదారులు 2016 తర్వాత కనీసం లీజు అగ్రిమెంట్ కూడా మండల పరిషత్‌తో చేసుకోకుండానే షాపుల్లో కొనసాగుతున్నారని ఎంపిడిఒ కెవి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ సుబ్బారావు

సుబ్బారావు స్పష్టం చేశారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి కోట విజయ రాధిక అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో లక్ష్మీపురం ఎంపిటీసి సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్ రాజీవ్‌గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ అంశం ప్రస్తావించారు. షాపులు ఖాళీచేయాలని లీజు దారులకు మండల పరిషత్ అధికారులు నోటీసులు ఇవ్వడంపై ఆక్షేపించారు. దీనిపై వివరణ ఇస్తూ ఎంపిడిఒపై విధంగా స్పందించారు. రాజీవ్‌గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో గౌరవ హైకోర్టు వెలువరించిన ఉత్తర్వులు, సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఇదే విషయమై స్పందనలో చేసిన ఫిర్యాదు తదితర అంశాలను సవివరంగా ఎంపిడిఓ సుబ్బారావు సమావేశం దృష్టికి తెచ్చారు.

పెదపూడిలో అన్నదానం

ప్రజాశక్తి-మొవ్వ

మండల పరిధిలోని పెదపూడిలో రామాలయం పునఃప్రతిష్ఠ చేసి పదహారు రోజులు పూర్తైన నేపథ్యంలో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. దేవతామూర్తులకు విశేష పుష్పాలంకరణ చేసి శాస్త్రోక్తంగా పూజాధికాలు నిర్వహించారు. సుమారు 4000 మందికి అన్నదానం చేసినట్లు ఆలయ కార్యక్రమాల ప్రచార బాధ్యులు మాదు శివకోటేశ్వరరావు, తాతా సుబ్రమణ్యం తెలిపారు.

చెత్త సేకరణను పరిశీలించిన దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : సర్కిల్ 3 పరిధిలోని 4వ డివిజన్ ఎల్‌ఐసి కాలనీ, ఫిలిం కాలనీ తదితర ప్రాంతాల్లో నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పారిశుధ్య పనులను పరిశీలించారు. క్లాప్ వాహనాల ద్వారా నివాసాల నుండి చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈపర్యటనలో ఇఇలు చంద్రశేఖర్, ఎఎస్ఎన్.ప్రసాద్, ఉద్యానవన అధికారి శ్రీనివాసు పాల్గొన్నారు.

సిపిఎం సభ్యులు, రిటైర్డు బిఎస్ఎన్ఎల్ అధికారి సత్యనారాయణ మృతి

పెనమలూరు : సిపిఎం సభ్యులు, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ డిజిఎం (అకౌంట్స్), పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న అల్లంశెట్టి సత్యనారాయణ శనివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకి ప్రభునగర్‌లోని ఆయన స్వగృహం ఆయన మరణించారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. విజయవాడలోని టెలికాం శాఖలో పనిచేశారు. సిపిఎం శాఖా కార్యదర్శిగా పనిచేశారు. ఉద్యోగ విరమణ తర్వాత పర్యావరణ పరిరక్షణకు పలు సందర్భాల్లో గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టులో ప్రభుత్వాలపై కేసులు వేసి గెలిచారు. కాలుష్యానికి వ్యతిరేకంగా, పక్షుల ప్రేమికుడిగా ఉండేవారు. ప్రభుత్వరంగ పరిరక్షణకు జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. పార్టీ అభివద్ధికి తనవంతు కషి చేశారు. ఆయన మృతికి సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ, సిఐటియు, ప్రజా సంఘాల కమిటీలు సంతాపం తెలిపాయి.

జడ్‌పి ఆదాయం పెంపునకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సాధికారత అధికారి ప్రతిపాదనలు పంపాలని, జడ్‌పి స్త్రీ శిశు సంక్షేమం నుండి నిధులను ఇస్తామని ఉప్పాల హారిక తెలిపారు. జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఖమ్మం, మదిర ప్రాంతాల నుంచి ఎన్‌ఎస్‌పి కాల్వకు అవసరమైన నీరు రావడం లేదని, వారాబంధి పద్ధతిలోనూ పంటలకు నీరందించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తెలంగాణా అధికారులతో ఖమ్మంలో సమావేశం ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న కాలనీల్లో అవసరమైన చోట్ల బోర్లు వేయాలన్నారు. నూజివీడు ఎంఎల్‌ఎ మేకా ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ విజయవాడలోని ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆసుపత్రులు రోగులను నిలువుదోపిడీ చేస్తున్నాయని, ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఎంఎల్‌ఎలు, ఆస్పత్రుల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును కోరారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ అవనిగడ్డ హైస్కూల్, కళాశాలలోని విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు గతంలో గాంధీ క్షేత్రం వైపుగా ఉన్న గేటును తెరిచి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపాలని కోరారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ మిల్లర్లు ఆఫ్‌లైన్లో కొనుగోలు చేసిన తడిచిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి ఆర్‌బికెల్లో నమోదు చేయించాలని, లక్ష్యాన్ని పెంచి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లు పి.రంజిత్ బాషా, ఢిల్లీరావు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమల పూర్ణమ్మ, పలువురు ఎంఎల్‌ఎలు, జడ్‌పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

యనమలకుదురు వంతెన నిర్మాణంపై ఎంఎల్‌ఎ మాట నిలబెట్టుకోవాలి : సిపిఎం

పెనమలూరు : యలమలకుదురు వంతెన పనులు శివరాత్రి కల్లప్రారంభిస్తామని గత డిసెంబర్‌లో హామీ ఇచ్చిన పెనమలూరు ఎంఎల్‌ఎ కొలుసు పార్థసారథి తన మాటను నిలబెట్టుకోవాలని సిపిఎం తాడిగడప కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వంతెన సాధన కమిటీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష సందర్భంగా ప్రజల సమక్షంలో ఎంఎల్‌ఎ సారథి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. శివరాత్రి వెళ్లిపోయినా ఎంఎల్‌ఎ తన హామీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. పదేళ్ల క్రితం పార్థసారథి మంత్రిగా ఉన్నప్పుడు యలమలకుదురు కొత్తవంతెనకు శంకుస్థాపన చేశారని, మళ్లీ అధికార పార్టీ ఎంఎల్‌ఎగా మూడున్నరేళ్లు దాటినా వంతెన పనులు పూర్తి చేయలేకపోవడం బాధాకరమన్నారు. దీంతో తాడిగడప డొంకరోడ్డు, అలాగే పెద్దపులిపాక గ్రామం, యలమలకుదురుకు చెందిన వేలాది మంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. తమ ఇబ్బందులపై ప్రజలు, గ్రామపెద్దలు, స్వచ్ఛంద సంస్థలు, పలు పార్టీల వారు అనేకసార్లు ఎంఎల్‌ఎ, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. వంతెన పనులు వెంటనే ప్రారంభించకపోతే మళ్లీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

WANTED
SITUATION VACANT
ఈ జోన్ సెక్యూరిటీ సొల్యూషన్స్ సంస్థకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
Qly:10th to Degree, Age : 21 to 45 Yrs,
Duty : 8 Hrs. Salary : Rs.10,000/-
ESI, PF కలదు. సెల్ : 99484 37545

మహారాజ శ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.128/2022

బిట్వీన్:
చాగంటి వెంకట రెడ్డి ...వాది
మరియు
దొడ్డా వెంకట నాగేశ్వరరావు ... ప్రతివాది
To,
దొడ్డా వెంకట నాగేశ్వరరావు, తండ్రి అప్పారావు, హిందూ, వ్యాపారం, వయస్సు 52 సంవత్సరాలు, డోర్ నెం. 16-170/1, శివాలయం ఎదురు బజారు, మెయిన్ బజార్, నందిగామ పట్టణం & మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా బాకీ మొత్తం రూ.19,09,598.00 ప్రాంశరీ నోటు బాకీలను రాబట్టు కొను నిమిత్తం ప్రతివాదిపై దావా దాఖలు చేయగా, ప్రతివాది హాజరు నిమిత్తం ది.3.3.2023వ తేదీకి వాయిదా కలదు. కనుక ప్రతివాదికి ఏమయినా అభ్యంతరములు ఉన్న యెడల పై తేదీన ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల పరోక్ష మందు తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి అనుమతిన//
కె.వి.సుబ్బారావు,
న్యాయవాది,
నందిగామ, ఎన్టీఆర్ జిల్లా.
సెల్ నెం.9440014934.

IN THE COURT OF THE 1st ADDL. DISTRICT JUDGE, GUNTUR
IA : 1567/2015 in O.S. 618/2015

Between :
Dundi Koti Reddy .... Petitioner/Plaintiff
and
Ghanta Punna Rao & others.
... Respondents/ Defendants

To,
R8 : Shaik Rasool Bi, W/o Saida, R/o Indira Nagar, Yenamalakuduru, Penamaluru Mandal, Krishna District.

పై నెంబరు Petition Injunction నిమిత్తం దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 8వ రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం వాయిదా ది. 9-3-2023కు వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టు ఎదుట మీరు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియ పరచటమైనది.
వాయిదాతేది: 09-03-2023

జి.సీతారామిరెడ్డి,
పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు.

IN THE COURT OF THE 1st ADDL. DISTRICT JUDGE, GUNTUR
O.S. 618/2015

Between :
Dundi Koti Reddy .... Plaintiff
and
Ghanta Punna Rao & others.... Defendants
To,
D13 : Shaik Khaleel, S/o Shaik Ibrahim, R/o Tirumalasetty Veedhi, Satyanarayana Puram, Vijayawada.

పై నెంబరు దావాను డిక్లరేషన్ నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో 13వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం వాయిదా ది. 9-3-2023కు వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టు ఎదుట మీరు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచటమైనది.
వాయిదాతేది: 09-03-2023

జి.సీతారామిరెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No.5/2022 (Succession O.P.)

Between :-
1.పాపోలు వెంకట సాంబశివరావు
2.చెరుకూరి పూజిత
3. పెర్ని సామ్రాజ్యం ....పిటీషనర్స్
మరియు
నిల్ .... రెస్పాండెంట్

పై నెంబరు పిటిషిన్‌లో పిటీషనర్స్ తల్లిదండ్రులు అయిన పాపోలు వెంకటేశ్వర్లు , పాపోలు సరస్వతి అను వార్లు వారి జీవిత కాలంలో stars multipurpse co-operative society ltd. జగ్గయ్యపేట బ్రాంచి నందు 2017లో డిపాజిట్లు చేసి యున్నారు. వారు ఇరువురు ది.2.2.2019వ తేదీన పాపోలు వెంకటేశ్వర్లు, మరియు పాపోలు సరస్వతి గారు 20.3.2019వ తేదీన ఇంటేస్టుటుగా మరణించినారు. వారికి పై పిటీషనర్లు వారసులు అయి ఉన్నందున సదరు నగదు నిమిత్తము పై వారు పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. దానిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.3-3-2023వ తేదీన ఉదయం గం.10.30.ని.లకు హాజరై అభ్యంతరములు తెలియజేయగలరు.
సమయం : ఉదయం గం.10.30ని.లకు, తేదీ 3-3-2023,కోర్టు : నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నందిగామ.

ఇట్లు
నందిగామ **భండారు శుభాకరరావు,**
18-2-2023. **న్యాయవాది,నందిగామ**

డాక్యుమెంట్లు పోయినవి

మురాల ముఖేష్ S/o వెంకట శివ గోవర్ధనరావుకి సంబందించిన ఏలూరు జిల్లా ఏలూరు పడమటి వారి వీధిలో గల 136 గజాలలో ఇంటికి చెందిన డాక్యుమెంట్ నెంబర్: 113/2007, రేకుల షెడ్డు కు చెందిన డాక్యుమెంట్ నెంబర్: 4555/2007 గల ఒరిజినల్ డాక్యుమెంట్లను జిరాక్స్ నిమిత్తం ఈనెల 20వ తేదీన విజయవాడ పట్టణంలోని రామవరప్పాడు లో నివాసం నుండి బల్లెంవారి వీధికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల పై అడ్రస్సు లేదా క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

ఇట్లు..
మూరాల ముఖేష్,
రామవరప్పాడు, ఎన్టీఆర్ జిల్లా.
ఫోన్ నెంబర్: 6305540556

గ్రామపంచాయతీ కార్యాలయం, మల్లవాడ

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం.నిల్ /2023

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, మల్లవాడ గ్రామపంచాయతీ పరిధిలో 2023-24వ సం॥నకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వర్తించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 02-03-2023 గురువారం ఉదయం 10-30 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు ఉదయం 11-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ట్యాంక్ ఆపరేటర్‌గా	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

కార్యదర్శి నోట్ :- గతంలోఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు ఇవ్వబడును. టెండర్లను తిరస్కరించుటకు, నిర్వహించుటకు పూర్తి అధికారము పంచాయతీ వారికి కలదు.

సం/- తాళ్ళూరి వెంకటరమణ
పంచాయతీ కార్యదర్శి,
మల్లవాడ గ్రామపంచాయతీ
పమిడిముక్కల మండలం.

గ్రామపంచాయతీ కార్యాలయం, గురజాడ

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం.నిల్ /2023 **తేది : 25-02-2023**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, గురజాడ గ్రామపంచాయతీ పరిధిలో 2023-24వ సం॥నకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వర్తించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 02-03-2023 గురువారం మధ్యాహ్నం 3-30 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు సాయంత్రం 4-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ట్యాంక్ ఆపరేటర్‌గా ఇద్దరు వ్యక్తుల సేవలు (2)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	స్వీపరు సేవలు ఒక వ్యక్తి (1)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

కార్యదర్శి నోట్ :- గతంలోఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు ఇవ్వబడును. టెండర్లను తిరస్కరించుటకు, నిర్వహించుటకు పూర్తి అధికారము పంచాయతీ వారికి కలదు.

సం/- తాళ్ళూరి వెంకటరమణ
పంచాయతీ కార్యదర్శి,
గురజాడ గ్రామపంచాయతీ
పమిడిముక్కల మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - లక్ష్మీపురం

రె.క.నెం. **9/2023** తేది: **25.02.2023**

టెండరు ప్రకటన

చల్లపల్లి మండలం, లక్ష్మీపురం గ్రామపంచాయితీకి 2023-24 సం॥నకు ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకుగాను కాంట్రాక్టు లేబరు పద్ధతిపై చేయుటకు ది. 04.03.2023వ తేది శనివారం ఉదయం 10.30 ని॥లనుండి 11.30 గం॥ల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03.00 ని॥లకు హాజరైవున్న టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు పంచాయితీ వారిచే జారీచేయబడు షెడ్యూలునందు మాత్రమే టెండర్లు దాఖలు చేయవలయును. మరియు షెడ్యూల్ దాకలా తెలియపరచిన డిపాజిట్ చెల్లించి టెండర్లు దాఖలు చేయవలయును. గతములో టెండరు షరతులు ఉల్లంఘించిన వారికి షెడ్యూల్ జారీచేయబడవు. టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య పనుల నిర్వహణకు 14 (పద్నాలుగు) మంది వ్యక్తులు	1.04.2023 నుండి 31.3.2024 వరకు	రూ.3000/- డిపాజిట్ హామీపత్రం
2.	మంచినీటి సరఫరా పనులు నిర్వహించుటకు 6 (ఆరుగురు) వ్యక్తులు	"	రూ.3000/- డిపాజిట్ హామీపత్రం
3.	వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు ఎలక్ట్రీషియన్స్ 2 (ఇద్దరు) వ్యక్తులు	"	రూ.3000/- డిపాజిట్ హామీపత్రం
4.	కార్యాలయ నిర్వహణకు 2 (ఇద్దరు) వ్యక్తులు	"	రూ.3000/- డిపాజిట్ హామీపత్రం
5.	పంచాయతీ పారిశుధ్య ట్రాక్టరు డ్రైవర్లు 2 (ఇద్దరు) వ్యక్తులు	"	రూ.3000/- డిపాజిట్ హామీపత్రం
6.	గ్రామపంచాయతీ చేతి పంపుసామాన్లు సప్లయ్ చేయుటకు	"	రూ.5,000/-
7.	గ్రామ పంచాయతీకి అవసరమగు స్టేషనరీని సప్లయ్ చేయుటకు	"	రూ.5,000/-
8.	గ్రామపంచాయతీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామాన్లు సప్లయ్ చేయుటకు	"	రూ.5,000/-
9.	గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామాన్లు సప్లయ్ చేయుటకు	"	రూ.5,000/-

గమనిక: 1. గ్రామపంచాయతీ నిధులు లభ్యతనుబట్టి చెల్లింపులు జరుపబడును.
2. గతంలో అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీవారికి పూర్తి అధికారము కలదు.
4. ధరావత్తు చెల్లించి రశీదు జతపర్చవలెను.
5. 50 సంవత్సరముల లోపు వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులు.
6. గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు ఖాయపర్చవలెను.

(సం// కొల్లూరి కోటేశ్వరరావు)
సర్పంచ్
గ్రామ పంచాయితీ, లక్ష్మీపురం,
చల్లపల్లి మండలం.

సం// ఎ.సాంబశివరావు (ఎఫ్.ఎ.సి.)
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, లక్ష్మీపురం
చల్లపల్లి మండలం.

ఎస్‌సి, ఎస్‌టి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా శ్రీను

ప్రజాశక్తి - మొవ్వ

కృష్ణాజిల్లా ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా కూతాడి శీను (కూచిపూడి) నియమితులయ్యారు. కూచిపూడి గ్రామంలోని మూడో వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ

నియామక పత్రాన్ని అందజేస్తున్న ఏలియా

నియామకపు పత్రాన్ని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఇంటూరి ఏలియా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏలియా మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువుగానున్న ఎస్సీ, ఎస్టీ కులాల్లో భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున భూమిని ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ,ఓబిసి, మైనార్టీ కులాలలోని 45 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ప్రభుత్వం నెలకు రూ.5000 పింఛనుగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఉయ్యూరు ఏడుకొండలు, గ్రామస్థాయి కన్వీనర్లు కూతాడి వెంకన్న, మట్టా సీతయ్య, దేవరకొండ లక్ష్మయ్య, కొండవీటి రాజు, కూచిపూడి ప్రసాద్, కొడాలి నాగరాజు, జీవి శివయ్య, కె.వెంకటేశ్వరరావు, కె.ఏసురత్నం, ఎన్.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి విఆర్‌కె నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గూడురు సాయి నేత్ర వైద్యాలయం సహకారంతో ఏర్పాటుచేసిన శిబిరంలో నేత్ర

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వైద్యులు వెంకటరావు 55 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. 20 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఎ.ఎల్‌ఆర్‌కె ప్రసాద్, కార్యదర్శి ఎన్.సాయిబాబు, మాజీ అధ్యక్షులు కొల్లిపర నాగపోతరాజులు పర్యవేక్షించారు

మల్లయ్య మృతి మత్స్యకారులకు తీరని లోటు

ప్రజాశక్తి నాగాయలంక

జాతీయ మత్స్యకారుల హక్కుల రక్షణ సంఘం అధ్యక్షులు, మత్స్యకారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఎఎల్ మల్లయ్య మృతి మత్స్యకారులకు తీరని లోటని ఎపి సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు అన్నారు. శనివారం ఆయన నాగాయలంకలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 1956లో రాష్ట్ర స్థాయిలో మత్స్యకారుల సంక్షేమ సంఘాన్ని స్థాపించి మత్స్యకారుల ఆర్థిక, అభ్యున్నతికి అవిరళంగా కషి చేశారన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసమావేశంలో రేవు సువర్ణరాజు, నాగిడి తాతారావు, కర్రి కృష్ణమూర్తి, లంకే శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గురుమూర్తి కుటుంబానికి టిడిపి పరామర్శ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి కుటుంబ సభ్యులను శనివారంనాడు టిడిపి నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. గురుమూర్తి భార్య వీరంకి లక్ష్మీతో కాసేపు మాట్లాడారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందనీ, అధైర్య పడొద్దని కోరారు. ఇటీవల గన్నవరంలో వైసీపీ దాడిలో కారును

గురుమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

కోల్పోయి, పోలీసులు చేతిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అరెస్టు అయ్యాడన్నారు. అక్రమ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండించారు. వెంటనే గురుమూర్తితోపాటుగా అక్రమంగా అరెస్టు చేసిన 11 నందిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జ్ రావి వెంకటేశ్వరరావు, పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్, పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ కాగిత కష్ణ ప్రసాద్,పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్‌ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయంలో ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

ప్రజాశక్తి - మొవ్వ

శతాబ్దాల చరిత్ర గల కూచిపూడి శ్రీ గంగా బాలాత్రిపురసుందరి సమేత రామేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి,అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టా మహోత్సవాలకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహాబలిపురం నుండి తీసుకొచ్చిన త్రిపీఠం, అమ్మవారి విగ్రహం, స్వామి వారి, చండీశ్వరుని విగ్రహాల పునఃప్రతిష్ఠా కార్యక్రమం మార్చి ఒకటో తేదీన ఉదయం జరగనుంది. తూర్పుగోదావరి జిల్లా తుని తపోవనం పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి నేతృత్వంలో వైదిక రత్న, శతాధిక ప్రతిష్టాచార్యులు రాళ్ళపల్లి ఆంజనేయ శాస్త్రి బ్రహ్మత్వంలో జరపనున్నారు. దీనిలో బాగంగా సోమవారం ఉదయం నుండి యాగశాల ప్రవేశం, గణపతి పూజతో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ క్రతువుకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

సుందరంగా రూపుదిద్దుకుంటున్న ఆలయం

260వ కళ్యాణోత్సవాలకు ఆలయం ముస్తాబు

కూచిపూడి నాట్యాచార్యుల ఇలవేల్పైన శ్రీ బాలాత్రిపురసుందరి సమేత శ్రీ రామేశ్వర స్వామి వారి 260 వ వార్షిక కళ్యాణోత్సవాలకు ఆలయం ముస్తాబైంది .మార్చి రెండో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు స్వామివారి ఉత్సవ వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్రయాహ్నిక దీక్షతో వైదిక రత్న ,శతాధిక ప్రతిష్టాచార్యులు,పూర్ణదీక్షాపరులు రాళ్ళపల్లి ఆంజనేయ శాస్త్రీ బ్రహ్మత్వంలో స్వామివారి 260వ వార్షిక కళ్యాణోత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వామి,అమ్మవారి, చండీశ్వర స్వామి వార్ల నూతన విగ్రహ పునఃప్రతిష్ఠ, 260 వ వార్షిక కళ్యాణోత్సవాల ను పురస్కరించుకుని ఆనవాయితీగా కూచిపూడి సిద్ధేంద్రయోగి నాట్యోత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నాట్యోత్సవాలలో ప్రఖ్యాత కళాకారులు అద్భుత కళాప్రదర్శనలతో అలరించనున్నారు.

అపరాల రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - మొవ్వ

రబీ సీజన్‌లో సాగుచేసిన అపరాల పంట దిగుబడులు గణనీయంగా తగ్గటంతో దిగాలు పడుతున్న రైతాగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీసభ్యులు శీలం నారాయణరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మొవ్వ మండలం పాలంకిపాడులో స్థానిక రైతులతో కలిసి మినుము పొలాలను క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించి వాస్తవ పరిస్దితులను రైతులనడిగి తెలుసుకున్నారు. రైతు గోడువిని చలించిన శీలం నారాయణరావు మాట్లాడారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముందు మురిపించి రైతును ఆశలపల్లకిలో విహరింపచేసిందన్నారు. తీరా పంటచేతికొచ్చే సమయానికి పగబట్టినట్లుగా విరుచుకుపడిన మాండూస్ తుఫాను ప్రభావిత అధిక వర్షాలు వరి రైతుకంట కన్నీరు నింపాయన్నారు. దెబ్బతిన్న రైతును రబీ అపరాల సాగైనా గట్టెక్కిస్తుందనుకుంటే దిగుబడులు తగ్గి పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రబీ సీజన్ ముగుస్తున్నా ముఖ్యమంత్రి హామి ఇచ్చిన ఎనబైశాతం సబ్సిడీ పై ఇస్తానన్న విత్తనాల జాడ కనిపించడంలేదని ఎద్దేవాచేశారు. పెరిగిన వ్యవసాయ ఖర్చుతో రైతు పీకల్లోతు కష్టాల్లో ఉంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం రైతులకు ద్రోహం చేయడమేనని విమర్శించారు. స్థానిక రైతులు కృష్ణ, రమేష్, పాండురంగారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అపరాల పంటను పరిశీలిస్తున్న శీలం నారాయణరావు, రైతులు

ధాన్యం డబ్బులు చెల్లించాలని ఎపి కౌలు రైతుసంఘం ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం

ధాన్యాన్ని విక్రయించిన రైతులకు డబ్బులు చెల్లించాలనీ,

ధర్నాలో పాల్గొన్న కౌలు రైతులు

మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గన్నవరం మండలం ముస్తాబాద ఆర్‌బికె సెంటర్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ రైతులు ఆర్‌బికెల ద్వారా మిల్లర్లకు ధాన్యం తోలి నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. కొంతమందికి డబ్బులు పడినా మరి కొంత మందికి రాకపోవడంతో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు తీర్చే మార్గం లేక కొత్తగా అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. కమీషన్ వ్యాపారులకు ధాన్యం అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా మద్దతు ధర పొందొచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలురైతుసంఘం మండల కార్యదర్శి ఏసుదాసు, బాలశౌరి, రైతులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

అపరిచిత వ్యక్తులతో మాట్లాడొద్దనీ, వారి మోటార్

మాట్లాడుతున్న ఎస్ఐ ఏసేబు

వాహనాలపై ఎక్కి వెళ్లడం లాంటి వాటికి బాలికలు దూరంగా ఉండాలని గుడ్లవల్లేరు ఎస్సై వి.ఏసేబు హెచ్చరించారు. స్థానిక ఎస్ ఇ ఆర్ ఎం హైస్కూల్ విద్యార్థులతో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోర్న్ గ్రఫీ వీడియోలను చూడకూడదన్నారు. వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థిని సమాజంలో పరిస్థితులకు అనుకూలంగా మలుచుకుంటూ ధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు కలిగినా దిశ యాప్ 112కి కాల్ చేస్తే తక్షణం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాబూరావు కుంపటి తదితరులు పాల్గొన్నారు.

మెనూ ఛార్జీలు పెంచాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం

మధ్యాహ్నభోజన పథకం కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లాలని కోరుతూ గన్నవరం మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శనివారం ఎమ్మెల్యే ఆఫీస్‌లో వినతి పత్రం ఇచ్చారు. సంఘ ప్రసిడెంట్ సమ్మక్క మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలనీ, ప్రతి నెలా ఐదోతేదీలోపు వేతనాలు చెల్లించాలనీ, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలనీ, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూఛార్జీలు రూ.20లకు పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, వంటచేసేటప్పుడు అగ్నిప్రమాదానికి గురైనటువంటివారికి నష్టపరిహారం చెల్లించాలనీ, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా నాయకులు కె.వెంకటేశ్వర రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లలితకుమారి, కుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని తీసుకుంటున్న వైసిపి నాయకులు

స్మార్ట్ బజార్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రిలయన్స్ సూపర్ మార్కెట్ స్మార్ట్ బజార్‌ను రామవరప్పాడు వద్ద ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కుమార్.కె. ఒక ప్రకటనలో తెలిపారు. స్టోర్‌లో విస్తృతస్థాయిలో ఉత్పత్తులన్నీ ఒకే చోట లభ్యమయ్యే విధంగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. స్టోర్ ప్రారంభం సందర్భంగా వినియోగదారుడు రు. 1499 కొనుగోలు చేస్తే కేజీ పంచదార రు. 9 రూపాయలకే పొందవచ్చని తెలిపారు.

దీవెన ఫౌండేషన్ దాతృత్వం

ప్రజాశక్తి -వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని కబేళా సెంటరుకు చెందిన బొర్రా హేమంత్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఉన్నాడు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోకపోవటంతో తల్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆర్థిక స్తోమత సరిపోక కాలేజ్ ఫీజు నిమిత్తం దీవెన ఫౌండేషన్ వారిని సంప్రదించగా శనివారం దీవెన ఫౌండేషన్ వారి తరపున నుంచి రూ. 10 వేలు వన్‌టౌన్ సిఐ సురేష్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థికి, తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ రెడ్డి మాట్లాడుతూ తమ సిబ్బంది దీవెన ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఇలాంటి పేద విద్యార్థులకు చదువులకు ఆదుకోవటం అభినందనీయమన్నారు. దీవెన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగరాజు మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయడంలో దీవెన ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. దీవెన గ్రూప్ సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ ఇమ్రాన్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ సాధిక్ పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్ గ్రో హెయిర్, గ్లో స్కిన్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి -హెల్త్‌యూనివర్శిటీ : జట్టు సమస్యను నివారించేం దుకుగాను రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా అడ్వాన్స్‌డ్ గ్రో హెయిర్, గ్లో స్కిన్ క్లినిక్‌ను టిక్కిల్ రోడ్డులో శనివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అన్ని రంగాలలోని వారు మానసిక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. దీని కారణంగా చాలా మందికి జట్టు ఊడిపోతుందని, ఇది పెద్ద సమస్యగా మారుతుందని అన్నారు. అటువంటి వారికి హెయిర్ రీగ్రోత్ అందించేందుకు నగరంలో మొదటిసారిగా గ్రో హెయిర్ క్లినిక్‌ను ఏర్పాటుచేశారని ఈసందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రో హెయిర్ మేనేజింగ్ డైరెక్టర్ శరణ్ వెల్ జె మాట్లాడుతూ తమ వద్ద పూర్తి స్థాయి అనుభవజ్ఞులైన వైద్య సిబ్బందిచే ట్రీట్‌మెంట్ చేయనున్నట్లు తెలిపారు. బిఎన్‌ఐ విజయవాడ ఛాప్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశాల్ దేశాయ్, ఫ్రాంఛైజీ యజమాని యర్రగుంట్ల జయశ్రీ, ధనుంజయ రాజు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పలువురు వైద్యులకు అవార్డులు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఆయుర్వేద వైద్యంలో విశేష కృషి చేసిన పలువురు ఆయుర్వేద వైద్యులకు అవార్డులు లభించాయని ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద వైదక్య అసోసియేషన్, వైద్య రత్న పండిట్ డాక్టర్ డి.శ్రీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద వైద్యంలో విశేష కృషి చేస్తున్న వారికి ప్రతి ఏటా వైద్య అవార్డులను అందిస్తారన్నారు. సుధాపాణి నర్సింగ్ హోమ్‌కు చెందిన డాక్టర్ దివి సీతారామచక్రవర్తి, ధన్వంతరి ఆయుర్వేద చికిత్సా లయం వణుకూరు నుండి డాక్టర్ డి.వి. మారుతి, ఉయ్యూరు సుశ్రుత ఆసుపత్రికి ఎందిన డాక్టర్ డి.వి. చిన్మయ, డాక్టర్ మార్తా భాస్కరరావు, డాక్టర్ ఎస్.పి.దీక్షిత్, డాక్టర్ తేజో లక్ష్మణ్, డాక్టర్ శ్రీహరిత పలువురు వైద్యులకు అవార్డులను చెన్నయ్‌లో జరిగిన కార్యక్రమంలో అందచేశారని తెలిపారు.

తిరుపతమ్మ తిరునాళ్లను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : వివిధ శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ ఉత్సవాలను విజయవంతం చేయాలని నందిగామ ఆర్డీవో ఎ. రవీంద్ర రావు పేర్కొన్నారు. మార్చి 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ ఉత్సవాలు ఏర్పాట్లపై శనివారం అమ్మవారి సత్రంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముఖ్యంగా భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన 9వ తేదీన జరిగే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పుట్టింటి పసుపు కుంకుమ బండ్లు అనిగండలపాడు నుంచి అమ్మవారి ఆలయానికి చేరుకునే ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని, ఎక్కడ గొడవలు, అల్లర్లు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపట్టాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించాలని సూచించారు. అలాగే ఉత్సవాల్లో జరిగే గ్రామోత్సవం, దివ్య ప్రభోత్సవం కార్యక్రమాలను కూడా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి లీలా కుమార్ చైర్మన్ చెన్న కేశవ రావు లు మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లను చేస్తున్నామని, మున్నేరు లో ప్రత్యేక కేశఖండన శాల జల్లు స్నానాలు, ఆలయం వద్ద క్యూ లైన్స్, త్రాగునీరు సదుపాయం, ప్రత్యేక కౌంటర్లు ద్వారా ప్రసాదాలు పంపిణీ, అధికారులకు భోజన సదుపాయాలు, ఐదు రోజుల పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐ నాగ మురళి, తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి, ఎంపీడీవో ప్రసాదరావు, ఇఇ వైకుంట రావు, ఎఇవో ఉమాపతి, ఎస్ఐ హరి బాబూ, ధర్మకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

28న ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జాబ్‌మేళా నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని జిల్లా ఉపాధి కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డాక్టర్ పి.వి. రమేష్ కుమార్ ఒక ప్రక టనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ కంపెనీలైన బైజూస్, ఇన్నోవాసోర్స్, అపోలో, జోస్‌అలుక్కాస్, టెక్నోటాస్క్ సొల్యూషన్స్ కంపెనీలలోని సుమారు 370కిపైగా ఖాళీలను ఈజాబ్ మేళాలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు సర్టిఫికెట్ జిరాక్సు కాపీలు, అడ్రస్ ప్రూఫ్, ఆధార్‌కార్డు కాపీతో సహా ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని జిల్లా ఉపాధి కార్యాలయం నందు హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 8008 742 842 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

సుందరయ్యా...నీవంటి వారు ఏరయా...

ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహనీయులు, అమరవీరులు నడియాడిన, పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహానేత ప్రజా ప్రతినిధిగా ప్రాతినిధ్యం వహించిన గన్నవరం నియోజకవర్గ రాజకీయాలు ఇప్పుడు ప్రజలు అసహ్యించుకునే స్థాయికి చేరాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం పోటీపడకుండా అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు వ్యక్తిగత దూషణలు చేసుకుంటూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు.



గన్నవరం గతం ఘనం...

విశ్లేషణం

ఈనెల 20న గన్నవరంలోని టిడిపి కార్యాలయంపై ఎంఎల్ఎ వంశీ అనుచరులు, వైసిపి శ్రేణులు దాడి చేయడం, కార్యాలయ ప్రాంగణంలోని వాహనానికి నిప్పుపెట్టి మరో రెండు వాహనాలను, కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేయడం, ఆ పార్టీ నేతల ఫ్లెక్సీలను చించివేయడం, గన్నవరం సిఐ కనకారావు, ప్రజాశక్తి విలేకరి ఎన్.శ్రీనివాసరావు గాయపడడం, టిడిపి నాయకులు దొంతు చిన్నా కుటుంబ సభ్యులను బెదిరించడం వంటి పరిణామాలు గన్నవరం ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఈ అసాంఘిక పరిణామాలు ఆ ప్రాంతవాసులను నిశ్చేష్టులను చేశాయి. గత కొన్ని రోజులుగా వైసిపి, టిడిపి నేతల మధ్య సాగిన వ్యక్తిగత దూషణలు, సవాళ్ల, ప్రతిసవాళ్లు వీటికి బీజం వేశాయి. ముఖ్యంగా ఎంఎల్ఎ వంశీ, టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మధ్య సాగిన వ్యక్తిగత దూషణలు, దుర్భాషలతో రాజకీయాలు భ్రష్టుపట్టాయి. ఇది చాలదన్నట్లు తదనంతర పరిణామాలు భౌతికదాడులకు దిగడం వరకూ వెళ్లాయి. ఏ పార్టీవారైనా కార్యాలయాలపై, వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడడం సహేతుకంకాదు. ఇవి ఖండరార్హమైనవి. ఎవరూ ఇటువంటి దాడులను హర్షించరు కూడా. ఈ వికృత పరిణామాలు రాజకీయాలంటేనే ప్రజలకు అసహ్యం కలిగేలా చేస్తాయి. అంతేకాదు ప్రజా సమస్యలు పక్కకు వెళుతున్నాయి. ఈఘటనలో పోలీసుల తీరు కూడా ప్రశ్నార్థకంగా ఉంది. దాడికి గురైన వారిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపడం, దాడి చేసిన వారిలో కొంతమందినే పట్టుకుని బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టడం వంటివి పోలీసుల పారదర్శకను, విశ్వసనీయతను ప్రశ్నిస్తున్నాయి.

ఇలా భ్రష్టుపట్టిన గన్నవరం నియోజకవర్గం గతంలో ఎంతో ఘన చరిత్ర కలిగి ఉంది. ఈ చరిత్రను ఒకసారి నెమరువేసుకుంటే ఎన్నో చారిత్రక అంశాలు మన కళ్ల ముందు కదలాడతాయి. విప్లవవీరుల పోరాటాలు స్ఫురణకు వస్తాయి. ముఖ్యంగా గన్నవరానికి మూడుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికైన పీడిత ప్రజల ప్రియతమ నేత, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య పేరు ఠక్కున మదిలో మెదులుతుంది. "భరత మాత ముద్దు బిడ్డ సుందరయ్యరా..సమతా మమతల రూపం చల్లనయ్యరా.." అంటూ ఓ కవి కలం నుంచి జాలువారి, జన బాహుళ్యంలోకి వెళ్లిన పాటలో ఆయన నిష్కల్మషమైన వ్యక్తిత్వం, నిరాడంబర జీవితం, నిస్వార్థతకు నిలువెత్తు రూపం, నిబద్ధతకు నిండైన నిదర్శనం, పేరు వింటేనే చేతులెత్తి నమస్కరించేంత ఆదర్శప్రాయమైన జీవితం గుర్తుకువస్తాయి. 1913 మే 1న ఎక్కడో నెల్లూరు జిల్లా అలగానిపాడులోని ఓ భూస్వామ్య కుటుంబంలో పుట్టి వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించిన సుందరయ్య గన్నవరం నుంచి పోటీచేయడానికి అనేక కారణాలు ఉన్నాయి. విప్లవవీరుల పోరాటాలు ఆయనను పురిగొల్పాయి. తెలంగాణా సాయుధ పోరాటానికి వెన్నుదన్నుగా ఉన్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన గన్నవరం తాలూకా కమ్యూనిస్టు నాయకుడు చింతపల్లి పాపారావును తొలిగా కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టనబెట్టుకుంది. అది మొదలు తాలూకా మొత్తం 24 మంది కమ్యూనిస్టు యోధులను బలిగొంది. ఈ చారిత్రక నేపథ్యమే ఆయనను గన్నవరం నుండి పోటీ చేసేలా చేసింది. 1952 మొట్టమొదటి పార్లమెంట్లో ప్రతిపక్ష నేతగా దేశ సమస్యలపై గళం విప్పిన ఆయన ఆ తర్వాత 1955, 1962, 1978ల్లో మూడుసార్లు గన్నవరం శాసనసభ్యుడుగా ఎన్నికై ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. శాసనసభ్యుడుగా ప్రజల సమస్యలనూ, వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి సైకిల్‌పై నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ తిరిగారు. సైకిల్‌పై వెళ్లలేని చిక్కవరం గ్రామంలో కాలినడకన పర్యటించారు. ఆయన హయాంలోనే మొట్టమొదటిసారిగా చిక్కవరం గ్రామస్తులకు రోడ్డు ఏర్పడింది. ఈనాటికీ ఆ గ్రామస్తులు సుందరయ్యగారి చలువవల్లే తమకు రహదారి ఏర్పడిందని ఎంతో సంతోషంగా చెబుతుంటారు. పక్కా ఇళ్లను కట్టించడం కూడా గన్నవరం నియోజకవర్గంలోనే తొలిసారి జరిగింది. గ్రామాలకు వెళ్లాక సుందరయ్య మొదటగా గ్రామసభ ఏర్పాటు చేసి రాజకీయాలతో నిమిత్తం లేకుండా అందరినీ పలుకరించేవారు. సమస్యలడిగి డైరీలో నోట్ చేసుకునేవారు. సభ ముగిసే ముందు సమస్యల జాబితా అందరికీ చదివి వినిపించేవారు. తర్వాత ఏ సమస్యకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలీ, ఏ పని తర్వాత చేయాలీ అనేవి చెప్పేవారు. ఆయన ఏగ్రామానికి వెళ్లినా ప్రప్రథమంగా తాగునీటి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆ తర్వాత రోడ్డు, పాఠశాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ఓ ప్రాధాన్యత ప్రకారమే ఆయన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేవారు. నిక్కరు, కురచ చేతుల చొక్కా ధరించి, కాగితాల ఫైలు పుచ్చుకొని, భోజనం క్యారియరుతో శాసనసభలోకి అడుగుపెట్టే సుందరయ్యను చూసి ఆనాటి ఇతర పార్టీల సభ్యులు ముక్కున వేలేసుకునేవారు. సుందరయ్య పార్లమెంటరీ సాంప్రదాయాలకు, మర్యాదలకు కట్టుబడి ఉండేవారు. ప్రజా ఉద్యమాల్లో పాలుపంచుకుంటున్నప్పుడు ప్రజా ప్రయోజనాలు పరిరక్షించుకోవడం కోసం నిరంతరం పరితపించేవారు. ముఖ్యమంత్రులతో సహా ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని అన్ని పక్షాలు ఆయనను అత్యంత గౌరవంగా చూసేవారు. అంతేకాదు శాసనసభలో ఆయన ప్రసంగాలను అత్యంత శ్రద్ధగా నిశ్శబ్దంగా వినేవారు. ఆయన నిరంతరం ప్రజల సమస్యలను అతి శ్రద్ధతో పట్టించుకునే వారు. ఆయన సిద్ధాంతాలపై నమ్మకమున్నా లేకపోయినా...నిజాయితీగల రాజకీయవేత్తలందరికీ ఆయన జీవితం ఒక దిక్సూచిగా ఉండేది. ఆవిధంగా ఆయన గన్నవరానికి మంచి గుర్తింపు తెచ్చారు. అంతిమంగా ఆయన ఒక నియోజకవర్గానికి ప్రతినిధి అయినా.. రాష్ట్రానికి ప్రతిపక్ష నేత పాత్ర పోషించడం ద్వారా యావత్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు పెద్ద పీట వేశారు. తాను గెలిచిన నియోజకవర్గానికీ, రాష్ట్రానికీ, దేశానికీ గర్వకారణంగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భ్రష్టుపట్టిన రాజకీయాలతో విసిగిపోయిన గన్నవరం నియోజకవర్గ ప్రజలు సుందరయ్య లాంటి నేతలను మళ్లీ చూడాలని ఆశిద్దాం.

- ఎం.బి.నాథన్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.